భారతీయ భాషా సంస్థ

(విద్యా మంత్రిత్వశాఖ, ఉన్నత విద్య, భారత ప్రభుత్వం)

మానస గంగోత్రి, మైసూరు-570006

**F.No. CESCT/Recruitment/2022** **Date: 08/03/2022**

Revised26thMarch 20022

**పత్రికా ప్రకటన**

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు, భారతీయ భాషా సంస్థ, మైసూరు, భారత ప్రభుత్వం వారు కింద పేర్కొన్న తెలుగు కేంద్రంలో **తాత్కాలిక పద్ధతిన** విద్యాత్మక, పరిపాలన ఉద్యోగాల కోసం దరఖాస్తులు కోరడమైంది.

భారత ప్రభుత్వం భారతీయ భాషా సంస్థ, మైసూరు వారి ఆధ్వర్యంలో నెల్లూరులో నడుస్తున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వివిధ పథకాలు, కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా పరిశోధన, దృశ్యీకరణ, పరివ్యాప్తి, ప్రాచీన తెలుగులో కోర్సులను నిర్వహిస్తోంది. ఈ కేంద్రం భారతదేశంలోని, వివిధ రాష్ట్రాలు తెలుగు భాషకు సంబంధించి నిర్వహిస్తున్న సంస్థలతోపాటు ప్రపంచంలోని సంస్థలతోను విద్యాత్మక ఒప్పందాలను చేసుకొని సమన్వయంతో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తోంది.

| క్రమ. సంఖ్య | విద్యాత్మక పదవులు | ఖాళీల సంఖ్య | నెలకు నిర్ణీత గౌరవవేతనం |
|---|---|---|---|
| 1 | ప్రాజెక్టు డైరెక్టర్ | 01 | రూ.70000/- |
| 2 | సీనియర్ ఫెలో | 05 | రూ.41000/- |
| 3 | అసోసియేట్ ఫెలో | 10 | రూ.37000/- |
| | **పరిపాలన పదవులు** | | |
| 4 | ఆఫీసు సూపరింటెంట్ | 01 | రూ.37800/- |
| 5 | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | 01 | రూ.37800/- |
| 6 | ఉన్నత స్థాయి క్లర్క్ | 01 | రూ.27,200/-★ |
| 7 | దిగువ స్థాయి క్లర్క్ | 01 | రూ.21,200/- |

★ నంబర్ 03 నియమనిబంధనలను చూడండి.

**విద్యాత్మక పదవులు:**

**ప్రాజెక్టు డైరెక్టర్:**

ప్రాజెక్ట్ డైరెక్టర్ భారతీయ భాషా సంస్థ, మైసూరు డైరెక్టర్ పర్యవేక్షణ మరియు మార్గదర్శకత్వంలో పని చేస్తారు. ప్రాజెక్టు డైరెక్టర్ CESCT నోడల్ అధికారి వారి సమన్వయంతో ప్రాచీన తెలుగు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాల సహకారం తీసుకోవాలి. ప్రాజెక్టు డైరెక్టర్ కేంద్రం కార్యకలాపాల లక్ష్యాలను ప్రణాళిక రచించడంలో ప్రజలకు భరోసా కల్పించడంలో కూడా సహాయపడతారు. చేపట్టే ప్రణాళికలు నాణ్యతతో ప్రతిభావవంతంగా చేయడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక బాధ్యతలు నిర్వహించడానికి నోడర్ అధికారి సమన్వయంతో బడ్జెట్ రూపొందించవలసి ఉంటుంది. ప్రాజెక్టులకు సంబంధించిన సమావేశాలను నిర్వహించడంలో, ప్లానింగ్-కమ్-మానిటరింగ్ బోర్డ్ (PMB) సమావేశాలు ఏర్పాటు చేయడంలో, ఆ సమావేశాల్లో పాల్గొని సభ్యులతో, నోడల్ అధికారితో సమన్వయం చేయాలి. అలాగే ఇతర, ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలతో సంప్రదించి వారి సహకారంతో కేంద్రం కార్యకలాపాలు మరింత మెరుగ్గా, ఫలవంతంగా చేయవలసి ఉంటుంది.

ప్రాజెక్ట్ డైరెక్టర్ నియామకం ఒక సంవత్సరం పాటు ఉంటుంది. వారి పనితీరునిబట్టి కాంట్రాక్టు ప్రాతిపదికన వారి నియామక కాలాన్ని వార్షిక సమీక్షకు లోబడి గరిష్టంగా 3 సంవత్సరాలు పొడిగించడమవుతుంది. వీరికి నిర్ణీత గౌరవ వేతనం నెలకు రూ. 70,000/- (స్థిరమైనది) చెల్లించడమవుతుంది. ఈ స్థానానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల వయస్సు 65 సం.లకు లోబడి ఉండాలి. ఇది దరఖాస్తు పూర్తిచేసి కార్యాలయానికి సమర్పించే నాటి వరకు వర్తిస్తుంది.

**విద్యార్హతలు:**

తెలుగు భాషకు సంబంధించిన భాషాశాస్త్రం లేదా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. పట్టా కలిగి, కనీసం 15 సంవత్సరాల పరిశోధన/బోధన అనుభవం మరియు కనీసం 3 సంవత్సరాల పరిపాలన అనుభవం ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర విద్యా సంస్థల్లో కలిగి ఉండాలి. తెలుగు కేంద్రాన్ని నడపడానికి కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలి.

అభ్యర్థులు పరిశోధనలో, పరిపాలనా రంగంలో క్రియాశీలకంగా వ్యవహరించే తత్త్వం కలిగి ఉండాలి. తెలుగు కేంద్రం లక్ష్యాలకనుగుణంగా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలగాలి. తెలుగు కేంద్రంలో నియమింపబడే 30 మంది పిహెచ్.డి.తోపాటు పరిశోధన/బోధనానుభవం కలిగిన విద్యాత్మక సిబ్బందిని, 06 మంది పరిపాలనా సిబ్బందిని సమర్థతతో పర్యవేక్షించి సమన్వయం చేయాలి.

**ప్రాజెక్ట్ డైరెక్టర్ బాధ్యతలు, విధులు:**

i. ప్రాజెక్ట్ డైరెక్టర్ CESCTకి అధిపతిగా ఉన్నప్పటికీ కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను నోడల్ ఆఫీసర్‌గా ఉన్న భారతీయ భాషా సంస్థ, మైసూరు డైరెక్టర్‌గారికి నివేదించాలి. భారతీయ భాషా సంస్థ డైరెక్టర్ (నోడల్ ఆఫీసర్) గారి సూచనల మేరకు కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలను, ఆర్థిక, పరిపాలనా సంబంధమైన విషయాలను అమలు చేయాలి.

ii. ప్రాజెక్ట్ డైరెక్టర్, కేంద్రం నిర్వహించే కార్యక్రమాలను, ప్లానింగ్-కమ్-మానిటరింగ్ బోర్డ్ (PMB) నిర్ణయాలను నోడల్ అధికారి తరపున అమలు చేయడంలో పర్యవేక్షణ సమన్వయం చేయవలసి ఉంటుంది. కేంద్రం చేపట్టే విద్యాత్మక కార్యక్రమాల గురించి వార్షిక నివేదికను రూపొందించి నోడల్ అధికారి ఆమోదంతో PMB సభ్యులకు పంపాలి. నోడల్ అధికారి తరపున, ప్రాజెక్ట్ డైరెక్టర్, CESCT పథకాలలో సాధించిన పురోగతిపై నెలవారీ నివేదికను తదుపరి నెల 3వ తేదీ లేదా తదుపరి పని రోజులోగా నోడల్ అధికారికి పంపాలి.

iii. ప్రాజెక్ట్ డైరెక్టర్, కేంద్రం కార్యక్రమాల అమలులో PMB సభ్యులతో సమన్వయం చేసుకుంటూ నోడల్ అధికారి ఆమోదంతో కేంద్రం పక్షాన సమావేశాలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది

iv. ప్రాజెక్ట్ డైరెక్టర్, కేంద్రం నిర్వహించే కార్యక్రమాల కోసం బడ్జెట్‌ను రూపొందించాల్సి ఉంటుంది.

v. ప్రాజెక్ట్ డైరెక్టర్, కేంద్రానికి సంబంధించిన రికార్డులు, ప్రచురణలు/ఈ-పబ్లికేషన్‌లకు, కేంద్రం ఆస్తులకు సంరక్షకుడిగా ఉండాలి.

vi. ప్రాజెక్ట్ డైరెక్టర్, కేంద్రం యొక్క వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి అవసరమయ్యే పనులను స్వయంగా పర్యవేక్షణ, ఇతర సంస్థలతో విద్యాత్మక ఒప్పందాల కొరకు ఉత్తరప్రత్యుత్తరాలను జరపడం వంటివి చేయవలసి ఉంటుంది.

vii. నోడల్ అధికారి ఎప్పటికప్పుడు సూచించే విధులను, బాధ్యతలను ప్రాజెక్ట్ డైరెక్టర్, చేపట్టవలసి ఉంటుంది.

**విద్యాత్మక పదవులు సీనియర్ ఫెలో / అసోసియేట్ ఫెలో నిబంధనలు:**

1. పరిశోధన పదవీకాలం 12 నెలలు (10+2). ఫెలో వార్షిక నివేదికను బట్టి సంస్థ అభీష్టం మేరకు వారి పదవి కాలాన్ని పొడిగించడమవుతుంది.

2. **పరిశోధన పరిధి/పరిశోధన అంశాలు:** *భాషా శాస్త్రం, సాహిత్యం, ఎపిగ్రఫీ, వ్యాకరణం, అనువాదం, చరిత్ర, సామాజిక శాస్త్రం, మానవ శాస్త్రం, పురావస్తు శాస్త్రం, మాన్యుస్క్రిప్టాలజీ (తాళపత్రాలు, రాతప్రతులు), న్యూమిస్మాటిక్స్ (నాణాలు), విద్య, జానపద విజ్ఞానం, సంగీతం, నృత్యం, నాటకం/ థియేటర్ (రంగస్థలం) మొదలైనవి.*

3. పరిశోధన అంశానికి సంబంధించిన సారాంశం ఆధారంగా దరఖాస్తు చేసిన అభ్యర్థుల తుది ఎంపిక రూపొందించడమవుతుంది.

4. తుది జాబితాలో ఎంపికైన అభ్యర్థులు మౌఖిక పరీక్షకు అర్హులవుతారు.

5. మౌఖిక పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు వెంటనే పరిశోధన పనిని చేపట్టడానికి సిద్ధంగా ఉండాలి.

6. అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ అంశాలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కాని ప్రతి అంశానికి సంబంధించిన పరిశోధన సారాంశాన్ని తప్పకుండా సమర్పించాలి.

**7. పరిశోధన అంశానికి సంబంధించిన సారాంశం *జతచేయని* దరఖాస్తులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు తిరస్కరించబడతాయి.**

8. ఎంపికైన అభ్యర్థులు కేంద్రం యొక్క నియమనిబంధనలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. సంస్థ ఆస్తులకు ఫెలోస్ నష్టం కలిగిస్తే సంస్థ మార్గదర్శకాల ప్రకారం నష్టపరిహారాన్ని వసూలు చేసే అధికారం సంస్థ కలిగివుంటుంది.

**సీనియర్ ఫెలో & అసోసియేట్ ఫెలో విధులు మరియు బాధ్యతలు:**

1. మౌఖిక పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు తమకు కేటాయించిన పరిశోధన ప్రాజెక్టు/పరిశోధన అంశాలపై వెంటనే పనిని మొదలుపెట్టాలి.

2. సీనియర్ ఫెలో & అసోసియేట్ ఫెలో నిపుణుల కమిటీ/ప్రాజెక్ట్ డైరెక్టర్ మార్గదర్శకత్వంలో తమకు కేటాయించిన పరిశోధన ప్రాజెక్టు / పరిశోధన అంశంపై పరిశోధన చేయాలి.

3. సీనియర్ ఫెలో & అసోసియేట్ ఫెలో చేపట్టిన ప్రాజెక్టు పురోగతిని నిపుణుడు/ప్రాజెక్ట్ డైరెక్టర్ నిశితంగా పరిశీలించి, అంచనా వేస్తారు. వీరికి కేటాయించిన ప్రాజెక్టు నెలవారీ నివేదిక పురోగతిపై నిపుణుడు/ ప్రాజెక్టు డైరెక్టర్ సంతృప్తి ఆధారంగా గౌరవ వేతనం చెల్లించడమవుతుంది.

4. సీనియర్ ఫెలో, అసోసియేట్ ఫెలోలు తమకు కేటాయించిన పరిశోధన పనిని స్వతంత్రంగా కొనసాగించాలి. వీరి పురోగతిని ప్రాజెక్ట్ డైరెక్టర్ / నిపుణుల కమిటీ నెలవారీ / త్రైమాసిక ప్రాతిపదికన ధ్రువీకరించాలి.

5. సీనియర్ ఫెలో, అసోసియేట్ ఫెలోలు తమ నెలవారీ పురోగతి నివేదికను ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమర్పించాలి.

6. ప్రాజెక్ట్ డైరెక్టర్ నెలవారీ ప్రోగ్రెస్ రిపోర్టును ఆమోదించిన తర్వాత మాత్రమే నెలవారీ గౌరవ వేతనం చెల్లించడమవుతుంది.

7. ఫెలోస్ సమర్పించిన త్రైమాసిక నివేదికలను నిపుణుల కమిటీ సమీక్షించడమవుతుంది.

8. మొత్తం ప్రాజెక్టును కేటాయించిన సమయం 10+2 నెలలలోపు పూర్తి చేయాలి. 12వ నెల చివరిలో తుది పరిశోధన నివేదికను సమర్పించాలి.

**నియమ నిబంధనలు:**

01. భారత ప్రభుత్వం ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో (CESCT) కావలసిన సిబ్బంది నియామకాలను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేస్తుంది.

02. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (CESCT) ప్రాజెక్ట్ సిబ్బందిని నియమించే అధికారం భారతీయ భాషా సంస్థ, డైరెక్టర్‌కు ఉంది. ఫెలోస్ పరిశోధన సంతృప్తికరంగా లేదని తేలినా, వారి ప్రవర్తన సరిగా లేదని తేలినా, నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించినా వారిని తొలగించే అధికారం డైరెక్టర్‌కి ఉంటుంది.

03. ఉన్నత స్థాయి క్లర్క్(UDC) భారతీయ భాషా సంస్థ, మైసూరులో విధులు నిర్వహించవలసి ఉంటుంది.

04. పరిపాలన సిబ్బంది పదవీకాలం ప్రారంభంలో ఒక సంవత్సరం పాటు ఉంటుంది. ప్రతి సంవత్సరం పనితీరు సమీక్ష ఆధారంగా పొడిగించబడుతుంది.

05. ఆసక్తి మరియు అర్హతగల అభ్యర్థులు తమ దరఖాస్తును ప్రాజెక్టు సారాంశం మరియు ఎన్‌క్లోజర్‌తోపాటు ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్ https://apply.ciil.org లో సమర్పించాలి.

06. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువడే ప్రముఖ తెలుగు/ఆంగ్ల దినపత్రికలలో ఈ ప్రకటన (నోటిఫికేషన్) ప్రచురించబడిన తేదీ నుండి 45 రోజుల లోపల దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

07. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

08. దరఖాస్తు/లను ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు భారతీయ భాషా సంస్థకు ఉంటుంది. ఈ విషయంలో సంస్థ నిర్ణయమే తుది నిర్ణయం.

09. అర్హులైన అభ్యర్థుల విషయంలో అర్హతలకు సంబంధించి పోస్టుల సంఖ్యను పెంచడానికి / తగ్గించడానికి / రద్దు చేయడానికి / సడలింపు చేయడానికి భారతీయ భాషా సంస్థ హక్కును కలిగి ఉంది.

10. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను, గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడుతాయి.

11. ఉద్యోగాలలో ఉన్నవారు తప్పనిసరిగా పూర్తి చేసిన దరఖాస్తులను వారు పనిచేస్తున్న సంస్థ అధిపతి ధ్రువీకరణతో పంపాలి. ఇలాంటి దరఖాస్తు దారులు ముందస్తు ప్రతిని (Advance Copy) దిగువ సంతకం చేసిన వారి చిరునామాకు గడువు తేదీలోగా చేరుకునేట్టు పంపాలి.

12. అర్హులైన అభ్యర్థులు మౌఖిక పరీక్షకు హాజరైనందుకు ఎలాంటి ప్రయాణ, దిన భత్యాలు (TA/DA) చెల్లించబడవు.

13. దరఖాస్తునుhttps://apply.ciil.org లో ఉన్న ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్‌లో దరఖాస్తును సమర్పించాలి.

14. అభ్యర్థి ఎంపిక లేదా ఇతరత్రా విషయాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే అధికారం సంబంధిత అధికారికి (Competent Authority) మాత్రమే ఉంటుంది. ఆయన నిర్ణయమే అంతిమం.

**పని చేసే స్థలం:** ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో & కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో పని చేయవలసి ఉంటుంది.

**పైన పేర్కొన్న అన్ని స్థానాల ఎంపిక కోసం మౌఖిక పరీక్ష నిర్వహించే స్థలం మరియు తేదీలు:**

అర్హులైన అభ్యర్థులకు తర్వాత తెలియజేయబడుతుంది.

| క్రమ సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | నెలవారి పారితోషికం (ఏకమొత్తం) Rs. | వయసు పరిమితి | విద్యార్హతలు | కావలసిన ఇతర అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| **విద్యాత్మక పదవులు** | | | | | | |
| 1 | ప్రాజెక్టు డైరెక్టర్ | 01 | 70,000 | 65 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1) తెలుగు భాషకు సంబంధించిన భాషాశాస్త్రం లేదా సాహిత్యంలో పిహెచ్.డి. పట్టా కలిగి, కనీసం 15 సంవత్సరాల బోధన /పరిశోధన అనుభవం ఉండాలి. ప్రముఖ సంస్థ లేదా విద్యా సంస్థలో కనీసం 3 సంవత్సరాల పరిపాలనానుభవం ఉండాలి.<br>2) ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని నడపడానికి కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి. అభ్యర్థులు తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతులపై ఉత్తమ పరిశోధనానుభవం కలిగి సిబ్బందితో డైనమిక్‌గా, పరిశోధన | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | ఆధారితంగా పని చేయించే నైపుణ్యం కలిగి ఉండాలి. కేంద్రం లక్ష్యాలకనుగుణంగా సంస్థను నడిపించగల సామర్థ్యం ఉండాలి. అతను/ఆమె పిహెచ్.డి కలిగిన పరిశోధకులతో పిడిఎఫ్ (పోస్ట్-డాక్టోరల్ ఫెలోస్), పరిశోధకులతోను సీనియర్, జూనియర్ రీసెర్చ్ స్కాలర్‌లు, జూనియర్ రిసోర్స్ పర్సన్‌లు మరియు 6 మంది కార్యాలయ సిబ్బందికి చెందిన 30 మంది రీసెర్చ్ స్కాలర్‌లను పర్యవేక్షిస్తూ సమన్వయం చేయాలి. | |
| 2 | సీనియర్ ఫెలో | 05 | 41,000 | 60 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అంశాల్లో పిహెచ్.డి. పట్టా కలిగి ఉండాలి. లేదా భాషాశాస్త్రంలో తెలుగు భాషకు బంధించిన మంచి పని పరిజ్ఞానం ఉండాలి.<br>2. కనీసం 55% మార్కులతో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పైన తెలిపిన సబ్జెక్టుల్లో స్నాతకోత్తర స్థాయి కలిగి ఉండాలి. | **అనుభవం:**<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా కళాశాల లేదా సంస్థలో కనీసం 05 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం ఉండాలి.<br>2) కనీసం 10 పరిశోధన వ్యాసాలు ప్రముఖ పత్రికల్లో ముద్రణపొంది ఉండాలి. ముఖ్యంగా ప్రాచీన తెలుగు భాషా సాహిత్యాల్లో 05 పరిశోధన వ్యాసాలు ప్రచురణపొంది ఉండాలి.<br>3) కంప్యూటర్లో పని చేసే పరిజ్ఞానం ఉండాలి.<br>4) ఫీల్డ్ వర్క్ చేసిన అనుభవం ఉండాలి. |
| 3 | అసోసియేట్ ఫెలో | 10 | 37,000 | 55 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అంశాల్లో పిహెచ్.డి. పట్టా | **అనుభవం:**<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | కలిగి ఉండాలి.<br>2. కనీసం 55% మార్కులతో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పైన తెలిపిన సబ్జెక్టుల్లో స్నాతకోత్తర స్థాయి కలిగి ఉండాలి. | కళాశాల లేదా సంస్థలో కనీసం 03 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం ఉండాలి.<br>2) కనీసం 05 పరిశోధన వ్యాసాలు ప్రముఖ పత్రికల్లో ముద్రణపొంది ఉండాలి. ముఖ్యంగా ప్రాచీన తెలుగు భాషా సాహిత్యాల్లో 03 పరిశోధన వ్యాసాలు ప్రచురణపొంది ఉండాలి.<br>3) కంప్యూటర్లో పని చేసే పరిజ్ఞానం ఉండాలి.<br>4) ఫీల్డ్ వర్క్ చేసిన అనుభవం ఉండాలి. |
| పరిపాలన పదవులు | | | | | | |
| 4 | ఆఫీసు సూపరిండెంట్ | 01 | 37,800 | 45 సంవత్సరాలలోపు ఉండాలి. ప్రభుత్వ /ప్రభుత్వ అనుబంధ/స్వయం ప్రతిపత్తి/ PSU సంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగుల విషయంలో ఈ ఉద్యోగం కొరకు వారి వయోపరిమితి 62 సంవత్సరాల వరకు సడలించబడుతుంది. | 1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) ఏదైనా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం / స్వయంప్రతిపత్తి సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం,ఎస్టాబ్లిష్మెంట్/అకౌంట్స్ లో అవగాహన ఉండాలి.<br>3) కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి | 1) కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం మంచిది. |
| 5 | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | 01 | 37,800 | 45 సంవత్సరాలలోపు ఉండాలి. ప్రభుత్వ /ప్రభుత్వ అనుబంధ/స్వయం ప్రతిపత్తి/PSU సంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగుల | 1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) ఏదైనా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం / స్వయంప్రతిపత్తి సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవిలో కనీసం 10 సంవత్సరాల | 1) కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం మంచిది. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | విషయంలో ఈ ఉద్యోగం కొరకు వారి వయోపరిమితి 62 సంవత్సరాల వరకు సడలించబడుతుంది. | అనుభవం,ఎస్టాబ్లిస్మెంట్/అకౌంట్స్ లో అవగాహన ఉండాలి.<br>3) కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి | |
| 6 | ఉన్నత స్థాయి క్లర్క్(UDC) ★ | 01 | 27,200 | 45 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) అకౌంట్స్/ఎస్టాబ్లిస్మెంట్లో క్లర్క్‌గా/ అసిస్టెంట్‌గా 05 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉండాలి.<br>3) కంప్యూటర్లో ఇంగ్లీష్ & తెలుగు టైపింగ్‌లో ప్రావీణ్యం కలిగి ఉండాలి.<br>4) MS వర్డ్, ఎక్సెల్, స్ప్రెడ్ షీట్ మొదలైన కంప్యూటర్ ప్యాకేజీలలో పనిచేసిన అనుభవం ఉండాలి. | దీనికి సమానమైన సామార్థ్యంతో కనీసం 3-5 ఏళ్ల అనుభవం ఉంటే ప్రాధాన్యం ఇవ్వడమతుంది. |
| 7 | దిగువ స్థాయి క్లర్క్(LDC) | 01 | 21,200 /- | 40 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) అకౌంట్స్/ఎస్టాబ్లిస్మెంట్లో క్లర్క్‌గా/ అసిస్టెంట్‌గా 02 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉండాలి.<br>3) కంప్యూటర్లో ఇంగ్లీష్ & తెలుగు టైపింగ్‌లో ప్రావీణ్యం ఉండాలి.<br>4) MS వర్డ్, ఎక్సెల్, స్ప్రెడ్ షీట్ మొదలైన కంప్యూటర్ ప్యాకేజీలలో పనిచేసిన అనుభవం ఉండాలి. | దీనికి సమానమైన సామార్థ్యంతో కనీసం 1-2 ఏళ్ల అనుభవం ఉంటే ప్రాధాన్యం ఇవ్వడమతుంది. |

★ నంబర్ 03 లోని నియమ నిబంధనలు చూడండి (భారతీయ భాషా సంస్థ, మైసూరులో పని చేయవలసి ఉంటుంది).